వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు

మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జున సాగర్ నియోజకవర్గాల్లో బుధవారం వినాయక చవితి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాడ వాడలా వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించారు. మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల సందర్భంగా వాట్సప్ ద్వారా 'సాక్షి' సెల్ఫీ ఫొటోలను ఆహ్వానించగా పలువురు పాఠకులు తమ ఫొటోలను అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మిర్యాలగూడ టౌన్ : శ్రీకోదండరామాలయంలో వినాయక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, తదితరులు



దేవరకొండ : పాత రామాలయం వద్ద పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్ , తదితర నాయకులు



మిర్యాలగూడ : కేజేఆర్ కాలనీలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ దంపతులు



మిర్యాలగూడ అర్బన్ : రవీంద్రనగర్‌లో



పెద్దవూర : వినాయకుడికి పూజలు చేస్తున్న మహిళలు



అడవిదేవులపల్లి : అంకాలమ్మ గుడిలో..



తిరుమలగిరి(నాగార్జునసాగర్): కొంపల్లిలో



హాలియా : ఆరో వార్డు శాంతినగర్‌లో..



నాగార్జునసాగర్ : పైలాన్‌కాలనీలో



కొయ్యలకార్ సింధు, బ్రదర్స్, దేవరకొండ



గుంటుజో హృదయ్, నిడమనూరు



మైథిలి, దేవరకొండ



లత, శ్రీనివాస్, నాగార్జున సాగర్



గార్లపాటి చరణ్, మిర్యాలగూడ



శ్రీరాములు, ముసలమ్మ చెట్టు



చిత్తనూరి శ్రీవల్లి, నిడమనూరు

క్లుప్తంగా

మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా లావణ్యరాణి



జడ్జికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న బార్ అసోసియేషన్ సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా మజ్జి లావణ్యరాణి గురువారం బాధ్యతలను స్వీకరించారు. ముందుగా ఆమెకు మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి పూష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ మొదటి ఏడీ ఎంగా పని చేసిన సుమబాల ఖమ్మం జిల్లా సత్తుపల్లి కోర్టుకు బదిలీ కాగా ఆమె స్థానంలో ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా బొబ్బిలికి చెందిన లావణ్య రాణి మొదటి పోస్టింగ్‌పై మిర్యాలగూడ కోర్టుకు వచ్చారు. ఆమెకు స్వాగతం పలికిన వారిలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి సత్యనారాయణ, అలుగుబెల్లి భూపతిరెడ్డి, కోశాధికారి గొడ్డేటి సాయికుమార్ యాదవ్, ఉపాధ్యక్షులు సుండి శ్రీనివాస్, కొంక వెంకన్న, అనంతుల గంగాభవాని, కర్ణం లింగయ్య, బాలునాయక్, సూపరింటెండెంట్ మెండు విద్యా సాగర్‌రెడ్డిలతో పాటు కోర్టు సిబ్బంది రవికిరణ్, వేళంగిని, సౌందర్య, మౌనిక, కమలాకర్, సుగుణమ్మ, మౌనిక, రామకృష్ణ, నిర్మల, పారిజాత ఉన్నారు.

దుందుబి వాగులో మొసలి కలకలం

డిండి: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి వస్తున్న వరదతో గత 14 రోజుల నుంచి డిండి ప్రాజెక్టు అలుగు పోస్తోంది. ఈ క్రమంలో అలుగు దిగువన డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ విత్తనోత్పత్తి కేంద్రం సమీపంలో దుందుబి వాగు వెంట గ్రామస్తులకు గురువారం మొసలి కనిపించింది. దీంతో వాగు వెంట ఉన్న గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీనిపై తమకెలాంటి సమాచారం లేదని, రైతులు, మత్స్యకారుల అప్రమత్తంగా ఉండాలని డిండి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ తెలిపారు.

బషీర్‌బాగ్ అమరులకు నివాళి



అమరుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న వామపక్ష నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ పోరాటంలో భాగంగా బషీర్‌బాగ్‌లో ప్రభుత్వ కాల్పుల్లో మృతిచెందిన అమర వీరులకు గురువారం వామపక్ష పార్టీ నాయకుల నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీష్ చంద్ర, రవినాయక్, గౌతంరెడ్డి, పద్మమ్మ, నకయ్య, కిరణ్, పిల్లుట్ల సైదులు, అరుణ, మల్లయ్య, మాధవరెడ్డి, కాశిమ్, ఉదయ్, పద్మ, మౌనిక, శమిన్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పెట్రోలు విడిగా అమ్మితే చర్యలు తప్పవు

గుర్రంపోడు : పెట్రోల్ బంక్ యాజమాన్యాలు విడిగా సీసాల్లో పెట్రోలు అమ్మకాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో పెట్రోలు బంకును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోలు బంక్ యజమానులు పెట్రోలు, డీజిల్ క్యాన్‌లలో, సీసాల్లో పోస్తే వారు అధిక ధరలకు అమ్మకాలను ప్రోత్సహించినట్లేనన్నారు. ఇలా పెద్ద మొత్తంలో విక్రయిస్తే బంక్ యజమానులే ఇంధనాన్ని బ్లాక్‌లో అమ్ముకుంటున్నారని భావించే పరిస్థితి తలెత్తిందన్నారు. పెట్రోల్, డీజిల్ అధిక ధరలకు అమ్మేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పెట్రోలు పేలుడు పదార్థాల కేటగిరిలోకి వస్తుంద న్నారు.

బీసీల యుద్ధభేరిని జయప్రదం చేయాలి

దేవరకొండ : హైదరాబాద్‌లో ఈనెల 31న నిర్వహించనున్న బీసీ యుద్ధభేరిని జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ యుద్ధభేరికి పార్టీలకతీతంగా బీసీలు హాజరు కావాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కరాచారి, కృష్ణాచారి, పున్న వెంకటేష్, శ్రీను, భాష, శాంసన్, లక్ష్మణ్, భిక్షమయ్య, పాల్గొన్నారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

దేవరకొండ : జాతీయ కుటుంబ యోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని దేవరకొండ ఎంపీడీఓ డానియల్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఇంటి యజమాని (జీవనోపాధిదారుడు) మరణించినప్పుడు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఒకేసారి రూ.20వేలు ఈ పథకం కింద ఆర్థిక సాయంగా అందించనున్నట్లు ఆయన తెలిపారు. 2017 ఏప్రిల్ 1 తర్వాత 18ఏళ్ల నిండి 60ఏళ్ల లోపు మరణించిన వారి భార్య, మైనర్ పిల్లలు, అనాథలు, వికలాంగులు, ఒక్కరే కూతరు ఉంటే ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు అని తెలిపారు. దరఖాస్తుతో పాటు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు ఈనెల 30లోపు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శికి గాని తహసీల్దార్ కార్యాలయంలో గాని సమర్పించాలని తెలిపారు.

గ్యాస్ సిలిండర్ పేలి వ్యక్తికి గాయాలు

హాలియా: ప్రమాదవశాత్తు ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలడంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన గురువారం హాలియా మున్సిపాలిటీ పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అచ్చిరెడ్డి థియేటర్ వెనుక టి. ప్రవీణ్ కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. గురువారం ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలడంతో ప్రవీణ్ గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. గాయపడిన ప్రవీణ్‌ను స్థానికులు గమనించి 108 వాహనంలో నాగార్జునసాగర్‌లోని కమలానెహ్రూ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని హాలియా పోలీస్ స్టేషన్ పోలీసులు తెలిపారు.

108లో మహిళ ప్రసవం

కొండమల్లేపల్లి : పురిటి నొప్పులు ఎక్కువై 108 అంబులెన్సులో మహిళ ప్రసవించింది. ఈ సంఘటన కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. 108 అంబులెన్స్ ఈఎంటి యల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీకి చెందిన ఐతపాక అన్నపూర్ణకు పురిటి నొప్పులు రావడంతో బుధవారం రాత్రి 11గం.ల సమయంలో 108 కు సమాచారం అందించారు. వెంటనే ఈఎంటీ యల్లయ్య, పైలట్ వెంకటయ్య దేవరకొండలోని ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా నొప్పులు అధికం కావడంతో చరవాణి ద్వారా డాక్టర్ మౌనిక సంప్రదించగా ఆమె సూచనల మేరకు అంబులెన్సులోనే ప్రసవం చేయడం జరిగిందని అన్నపూర్ణ ఈ రెండో కాన్పులో ఆడబిడ్డకు జన్మనివ్వగా తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని వారిని దేవరకొండ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదలకు మేలు

నిడమనూరు : ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ యువజన నాయకుడు మేరెడ్డి కృష్ణ వివేక్ అన్నారు. నిడమనూరులో గురువారం మండలకేంద్రంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించి మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లం బాలయ్య, శ్రీనివాస్, సతీష్, కార్యదర్శి నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే మార్నింగ్ వాక్



ఇల్లు లేని ఒంటరి మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్



కొండమల్లేపల్లి : బురదమయంగా మారిన వీధిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి : ప్రజా సమస్యల పరిష్కారానికే మార్నింగ్ వాక్ విత్ ఎమ్మెల్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మార్నింగ్ వాక్ విత్ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గురువారం కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో ఆయన అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పలు కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ వెంకటేశ్వరానగర్ కాలనీ, శాతవాహననగర్ కాలనీ, తిరుమలా నగర్ కాలనీ, హనుమాన్ నగర్ కాలనీ(పాత ఊరు), శివజ్యోతి నగర్ కాలనీ, వినాయకనగర్ కాలనీ, డబుల్‌బెడ్ రూమ్, అంబేడ్కనగర్ కాలనీలలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. అదేవిధంగా స్థానిక సాగర్ రోడ్డులో బీసీ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకొని ఓ విద్యార్థిని బోధించిన జీవశాస్త్రం పాఠం విన్నారు. అంతేగాక పాఠశాల ప్రిన్సిపల్ మల్లీశ్వరి పనితీరు పై వచ్చిన ఫిర్యాదులపై కొంత అసహనాన్ని వ్యక్తం చేసి మళ్లీ ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం నల్గొండ రోడ్డులోని హనుమాన్ నగర్(పాత ఊరు) లోని సుజాత అనే ఒంటరి మహిళకు ఇల్లు లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే అక్కడ ఉన్న తహసీల్దార్, ఎంపీడీఓతో మాట్లాడి ఆ మహిళకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని సూచించారు. అంతేకాక జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా ఆ మహిళకు రూ.20000 వచ్చే విధంగా దరఖాస్తు చేయించాలని తహసీల్దార్‌కు సూచించారు. అలాగే స్థానిక పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులోని డబుల్‌బెడ్ రూమ్, అంబేడ్కర్ కాలనీకి వెళ్ళే మార్గం బురద మట్టితో ఉన్నప్పటికీ ఆ బురదలో నడుస్తూ అక్కడ రూ. 30లక్షలతో నిర్మించినఅండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పరిశీలించి త్వరలోనే సీసీ రోడ్డు నిర్మిస్తామని ఆ కాలనీవాసులకు తెలిపారు. అలాగే పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే బాలునాయక్ చేపట్టిన మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నియోజకవర్గ కన్వీనర్ కర్త్నెకంటి రజనీకాంత్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. దీనికి ఎమ్మెల్యే బాలునాయక్ సానుకూలంగా స్పందించారని రజనీకాంత్ తెలిపారు. ఈ మార్నింగ్ వాక్‌లో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, పార్లమెంటు కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్ దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

పాపన్న గౌడ్ ఆశయాలు యువతకు స్ఫూర్తి



గుర్రంపోడులో పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

గుర్రంపోడు : గుర్రంపోడు మండలకేంద్రంలో సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని గురువారం నాగార్జునాసాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. సర్వాయి పాపన్న తెలంగాణ వీర స్వాతంత్ర సమరయోధుడని ఆయన పోరాటమే నేటి తరానికి స్ఫూర్తికావాలన్నారు. అణగారిన వర్గాల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడిన పాపన్నగౌడ్‌ను గుర్తుంచుకోవడం ప్రతి తెలంగాణ వ్యక్తి కర్తవ్యమన్నారు. అనంతరం మండలకేంద్రంలో ప్రెస్ క్లబ్‌ను నాగార్జునాసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కాశయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు మాదగోని శ్రీనివాస్ గౌడ్, నాయకులు కుప్ప రాములు, తగుళ్ల సర్వయ్య, జాలచినసత్తయ్య యాదవ్, చనమల్ల జగదీశ్వర్‌రెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షుడు ఐతగోని వెంకటేశం, ప్రధాన కార్యదర్శి రావుల సైదులు గౌడ్, ఉపాధ్యక్షుడు లాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాత నేరస్తుడి రిమాండ్

నాగార్జునసాగర్: కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా తిరుగుతున్న పాత నేరస్తుడిని గురువారం పోలీసులు నిడమనూరు కోర్టులో హాజరుపర్చగా జడ్జి అతడికి జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హాలియాకు చెందిన పిల్లి నాగు గతంలో జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చాడు. అతడు కోర్టు వాయిదాలకు హాజరుకాకపోవడంతో నిడమనూరు కోర్టు మెజిస్ట్రేట్ అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. సాగర్ ఎస్ఐ ముత్తయ్య, పోలీసులు నాగును అరెస్ట్ చేసి గురువారం నిడమనూరు కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. నాగుకు న్యాయమూర్తి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి



దామరచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ : ప్రత్యేకాధికారుల పాలనలో దామరచర్ల మండలంలోని గ్రామాలు పారిశుద్ధ్యానికి నోచకోక ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారని సీపీఎం మండల కార్యదిర్శ వినోద్‌నాయక్ అన్నారు. గురువారం దామరచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాపానాయక్, ఎర్రనాయక్, దయానంద్, శ్రీను, సుబాని, విజయ్, బాలు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలో మౌలిక వసతులు కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. గురువారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అధ్యాయన సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లు గౌతంరెడ్డి, అరుణ, కరీమున్నీషా, మణెమ్మ, మున్నీ, వెంకట్‌రెడ్డి, ప్రమీల పాల్గొన్నారు.

నిడమనూరు : ప్రజా సమస్యలపై సీపీఎం ప్రజా సర్వే చేస్తుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను అన్నారు. మండలంలోని ముకుందాపురంలో సీపీఎం ప్రజా సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ నాయకుడు కత్తి లింగారెడ్డి, మండల కమిటీ సభ్యులు ఎం చంద్రశేఖర్, పాల్గొన్నారు.

ఓటరు, పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ జాబితా ప్రదర్శన



మిర్యాలగూడ : ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీఓ శేషగిరిశర్మ, అధికారులు



పెద్దవూర : ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీఓ ఉమాదేవి, తదితరులు

మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయంతో పాటు ఆయా గ్రామపంచాయతీల్లో ముసాయిదా ఓటర్ల జాబితాను, పోలింగ్ స్టేషన్ల వివరాలను ప్రదర్శించినట్లు ఎంపీడీఓ శేషగిరిశర్మ తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30లోపు తెలియచేయాలని, ఈనెల 30న ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించే సమావేశానికి నాయకులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

పెద్దవూర: మండలంలోని 28గ్రామ పంచాయతీల్లో ఫొటో ఓటరు జాబితాలను ప్రదర్శనలో ఉంచినట్లు ఎంపీడీఓ మానె ఉమాదేవి తెలిపారు. గురువారం ఆమె మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడారు. వార్డులు, గ్రామ పంచాయతీల వారీగా పోలింగ్ స్టేషన్‌ల జాబితా, ఫొటో ఓటరు జాబితాలను ఎంపీడీఓ కార్యాలయంలో నోటీసు బోర్డులో ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30వ తేదీ వరకు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అభ్యంతరాలను తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పి.మంగతాయారు. సూపరింటెండెంట్ హఫీజ్, పంకజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీలకు సంబంధించిన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల వివరాలు, ఓటర్ జాబితాను ఎంపీడీఓ మాతంగి రమేష్ విడుదల చేశారు. ఈ డ్రాఫ్ట్‌పై అభ్యంతరాలు ఉంటే ఈనెల 30వ తేదీలోగా తెలపాలన్నారు.

నిడమనూరు : మండలంలోని పంచాయతీలు, వార్డులు, పోలింగ్ కేంద్రాల వివరాలతో ఓటరు జాబితాను ఎంపీడీఓ గుర్రం వెంకటేశం వెల్లడించారు. పంచాయతీలు, వార్డుల వివరాలను మండల పరిషత్ కార్యాలయంలో నోటీసు బోర్డుపై ఉంచారు. నిడమననూరు మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో 256 వార్డులు, 256 పోలింగ్ కేంద్రాల్లో 36వేల 94 మంది ఓటర్లు ఉన్నట్లు ఓటరు జాబితాను విడుదల చేశారు. పురుష ఓటర్లు 17,516 ఉండగా, స్త్రీలు 18,577 ఓటర్లు, ట్రాన్స్‌జెండర్స్ ఒక్క ఓటరు నమోదయ్యారు. గ్రామాలు, వార్డుల వారీగా వివరాలను కార్యాలయం సిబ్బంది, ఎంపీడీఓ వెల్లడించారు.

యూరియా కొరత లేకుండా చూడాలని వినతి

మిర్యాలగూడ : రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల రైతులకు ఇవ్వాల్సిన యూరియా ఇప్పటివరకు సరిపడా ఇవ్వనందున రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రైతులు వరినాట్లు వేసిన 20రోజులకే యూరియా చల్లాల్సి ఉంటుందని కాని ఇప్పటి వరకు యూరియా చల్లకుండా అలానే ఉంటుండుండంతో దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం యూరియాను సకాలంలో సరఫరా చేసి రైతులకు అందించాలన్నారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బిల్లా కనకయ్య, అంజనపెల్లి రామలింగం, ఎండి.సయ్యద్, పోలేపల్లి ఉదయ్‌కుమార్, షమీం, మట్టయ్య, కృష్ణారెడ్డి, రామలింగయ్య, వెంకటనారాయణ, పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి



సమావేశంలో మాట్లాడుతున్న వీరారెడ్డి

దేవరకొండ : కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన 13వ జిల్లా మహాసభల ఆహ్వాన కమిటీ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నల్ల వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సలీం, లింగయ్య, కంబాలపల్లి ఆనంద్, నాగరాజు, బిజిలి లింగయ్య, ఓడపల్లి యాదగిరి, జ్యోతి, శైలు, తదితరులున్నారు.